ChimataMusic.com
Patha Patala Parnasala

# కదిలే కోరికవో..

చిత్రం: మల్లెపందిరి (1981)

పాడినవారు: బాలు, జానకి

సంగీతం: రమేష్ నాయుడు

గీత రచయిత: వేటూరి

---

పల్లవి:

ఏ హె హె హే హే హే.. ఆ ఆ హ హ హా హా హా

కదిలే కోరికవో

హా

కథలో నాయికవో

హ హా

కవితా కన్యకవో

ఆ హా

భువిలో తారకవో

ఆ హ్హా

ఓ ప్రియా ఓ ప్రియా.. నీకిదే స్వాగతం

ల ల లల లా

ఆ హా అ అ హా హా

వలచే గోపికనీ

హా

కొలిచే రాధికనీ

ఒ హో

మనసే కానుకనీ

ఆ హా

మురిసే బాలికని

ChimataMusic.com
Patha Patala Parnasala

ఓ హో
ఓ ప్రియా ఓ ప్రియా.. నీకిదే స్వాగతం

<u>చరణం 1:</u>

జాజిమల్లి వానజల్లుల్లోనా.. జలకాలాడే జాణ సింగారాలే.. నావిగా

లాల లా

సందెగాలి తావి చిందుల్లోనా.. అందాలన్నీ ముద్దమందారాలై.. నావిగా

ఆ హ హ హ

ఏ వంకా లేని వంక జాబిల్లీ.. నా వంక రావే నడిచే రంగవల్లీ

అందుకో కమ్మనీ ఆమని ప్రేమనీ

కదిలే కోరికవో

హా

కథలో నాయికవో

హ హా

కవితా కన్యకవో

ఆ హా

భువిలో తారకవో

ఆ హ్హా

ఓ ప్రియా ఓ ప్రియా.. నీకిదే స్వాగతం

ChimataMusic.com
Patha Patala Parnasala

<u>చరణం 2:</u>

కోనసీమ పచ్చకోక గట్టి.. గోదారమ్మా పొంగే కొంగు చుట్టి.. లీలగా

ఆ హ హా

కోయిలమ్మ ఇంటి కూనలమ్మ.. గొంతుదాటి కొత్త పాట పాడి.. తీయగా

లా ల లా

నీ వంటే ?? దా చిలక.. చిలకమ్మ గూడే కోరే గోరింక

పంచుకో గూడునీ.. గువ్వనీ.. గుండెనీ

వలచే గోపికనీ

హో

కొలిచే రాధికనీ

ఒ హో

మనసే కానుకనీ

ఏ హే

మురిసే బాలికని

ఓ హో

ఓ ప్రియా ఓ ప్రియా.. నీకిదే స్వాగతం

ChimataMusic.com
Patha Patala Parnasala